# తెలుగు పోస్ట్

TELUGU DIGITAL NEWS PAPER

www.n9tv.in | Email: Telugupostnews@gmail.com

సంపుటి: 01 సంచిక: 222 | శుక్రవారం, ఏప్రిల్ 25, 2025



## విలేకరులు కావలెను

తెలుగు పోస్ట్ డిజిటల్ దినపత్రిక మరియు ఎన్ 9 టివి న్యూస్ లో విలేకరులుగా పనిచేయడానికి తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉత్సాహమున్న జర్నలిస్టులు కావలెను.

అర్హత: నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా కలిగి ఉండటం. 9396 201234 ఫోన్‌లో సంప్రదించండి.


## భవన్స్ లో స్పార్క్ ఇగ్నిటింగ్ యంగ్ మైండ్స్ పేరుతో వర్క్ షాప్



తెలుగు పోస్ట్ ప్రతినిధి మల్కాజిగిరి : భవన్స్ వివేకానంద కాలేజ్ ఆఫ్ సైన్స్, హ్యూమానిటీస్ అండ్ కామర్స్ (సైనిక్ పూరి) లోని ఫిజిక్స్ ఎలక్ట్రానిక్స్ విభాగం, ఇండి యన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ సహకారంతో మూడు రోజుల పాటు "స్పార్క్ ఇగ్నిటింగ్ యంగ్ మైండ్స్" అనే మూడు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించి ంది. ఈ కార్యక్రమంలో నాలుగు కళాశాలల నుండి 45 మంది సీనియర్ సెకండరీ విద్యార్థులు మరియు బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నా రు. ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులకు భౌతిక శాస్త్రం పట్ల ఆసక్తిని పెంపొందించడం, సిద్ధాం తానికి మరియు ఆచరణకు మధ్య ఉన్న ఖాళీని పూరించడమే. వర్క్‌షాప్ మొదటి రోజు నిపుణుల ఉపన్యాసాలతో ప్రారంభమైంది. డాక్టర్ జి. ఎస్. వి. ఆర్. కె చౌదరి మాగ్నెటిక్ ఫోకసింగ్ గురించి వివరించగా, డాక్టర్ వి. ఆర్. మంజుల "21వ శతాబ్ద ఫిజిక్స్" పై వివరణాత్మక ప్రసంగం చేశారు. అదే విధంగా, శ్రీమతి కమలా సాయి ఈశ్వరి లు "డార్క్ ఎనర్జీ డార్క్ మ్యాటర్" అనే ఆసక్తికర అంశాన్ని విద్యార్థులకు వివరించారు. తరువాత శాస్త్రీయ ప్రయోగాలపై విద్యార్థులకు హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. రెండవ రోజు పూర్తిగా ప్రయోగాత్మక అభ్యాసానికి కేటా యించబడింది. విద్యార్థులు స్వయం గా పరికరాలను ఉపయో గించి వివిధ శాస్త్రీయ ప్రయోగాల ను చేయడం ద్వారా అనుభవం పొందారు. ఇది విద్యార్థుల జ్ఞానా న్ని మెరుగుపరచడంలో దోహదప డింది. మూడవ రోజు హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫె సర్ డాక్టర్ జి. మనోజ్ కుమార్ ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఆయన "ఎక్స్ప్లస్ కిట్లు" ఉపయో గించి విద్యార్థులకు శిక్షణ ను అందించారు. ఈ ప్రయోగాత్మక శిక్షణ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని మరింతగా పెంచింది. ఈ కార్యక్రమాన్ని శ్రీమతి ఎం. ప్రసన్న సమన్వయకర్తగా వ్యవహరించారు. వారితో పాటు శ్రీ టి. ప్రసాద్, శ్రీమతి పి. లావణ్య, శ్రీమతి టి. సాయి సంతోషి మరియు విద్యార్థి వాలంటీర్లు సజీవ సహకారం అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనను, అన్వేషణను పెంపొందించెందుకు తొడ్పడుతుందని తెలిపారు. ఈ వర్క్‌షాప్ యువ మేధావులకు, విధ్యార్థులకు స్ఫూర్తిదాయకమైన అనుభవంగా నిలిచి వారి భవిష్యత్ కు ప్రయోజనకరంగా నిలిచింది.

## మల్కాజిగిరిలో చెట్టు కింద ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం



తెలుగు పోస్ట్ ప్రతినిధి :మల్కాజి గిరి నియోజకవర్గంలో ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయం లేకపోవడం వల్ల ప్రజలు సమస్యలు ఎదుర్కొం టున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వా నికి తెలియజే యడానికీ, తక్షణమే శాశ్వత క్యాంపు కార్యా లయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడానికీ స్థానిక ఎమ్మెల్యే వినూ త్నంగా నిరసన చేపట్టారు. గత రెండు రోజులుగా, జిహెచ్ఎం సి కార్యాల యం ఎదుట ఉన్న ఒక చెట్టు కింద తాత్కాలికంగా క్యాంపు ఏర్పాటు చేసి అక్కడే కూర్చొని ప్రజ లతో నేరుగా మాట్లాడుతు న్నారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసు కుంటూ, వాటి పరిష్కారా నికి చర్యలు తీసు కుంటున్నారు. ప్రభు త్వానికి ఈ సమస్యను పలు మార్లు తెలియ జేశామని, అధికా రుల వద్ద కూడా అనేక విజ్ఞప్తులు చేశామని ఎమ్మెల్యే వాపోయారు. అయినా ఎలాంటి స్పందన రాకపో వడం వల్ల చివరికి చెట్టు కింద క్యాంపు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిం దని ఆయన ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రజలు తమ సమస్యలు చెప్పేం దుకు ఎక్కడికి వెళ్లాలో తెలియక అయోమయంలో ఉన్న సమయం లో ఈ తాత్కాలిక క్యాంపు కొంత ఊరటను కలిగించింది. తక్షణమే మల్కాజిగిరిలో శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.